## బడి

స్కూళ్ళు తెరిచే రోజు దగ్గర పడింది.

ఊళ్ళో చదువుల అమ్మకాల జోరు కూడా ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది.

వంటిగాడ్ని ఈ సంవత్సరం బళ్ళో ఎలాగైనా వేసెయ్యాలనుకున్నాను. ఒక్కగానొక్క కొడుక్కి ఈ మాత్రం ఫీజులు పెద్ద సమస్యగా నాకు తోచలేదు.

మా వూళ్ళో చిన్న, చితకా ప్రైవేటు సంతుల్ళ స్కూళ్ళు లెక్క తీసేసినా బాగా ఎస్టాబ్లిష్ అయి, బ్యూష్టప్ చేసుకున్నవి. మొత్తానికి పది దాకా కాన్వెంటులున్నాయి.

వీటన్నిటికీ తోడు ఒక పెద్ద ఫ్యాక్టరీ తాలూకు పబ్లిక్ స్కూలు కూడా వుంది.

మా ఆవిడకి ఆ పబ్లిక్ స్కూలు మీద బాగా ఆశ. నెలకి ఫీజు 125 రూపాయిలు అయినా అక్కడ చేర్పిస్తే కొడుక్కి నీట్‌గా డ్రస్ చేసి, వాడు బూట్లను టకటకలాడిస్తూ భావి కలెక్టర్‌లా వెళ్తుంటే సంబరపడాలని బోల్డంత మోజు. ఆవిడగారినెందుకు కాదనాలని ముందుగా ఆ పబ్లిక్ స్కూల్లోనే ట్రై చేసాను. అవుటర్స్‌కి సీట్లు లేవు పొమ్మన్నారు. పెద్ద రికమెండేషన్ కోసం ప్రయత్నించి దొరక్క ఆశ వదిలేసాను.

కాన్వెంటు రేట్లు దారుణంగా వున్నా విపరీతమైన రద్దీ. ఒకరి రికమ్మెండెడ్ స్కూలుంది. 75 రూపాయిలు ఫీజు. కరస్పాండెంట్ గారితో ఇంటర్వ్యూ దొరకడానికి రెండుగంటలు పట్టింది. అబ్బాయికి సీటిస్తాం-కానీ ఒక షరతు అన్నారు. ఈ సంవత్సరం పెంచబోయే క్రొత్త సెక్షన్లకి ఫర్నిచర్ కొనడానికి డొనేషన్ రూపంలో వెయ్యి రూపాయిలు కావాలన్నారు. నా గుండె ఝల్లు మంది.

ఇంకా ఒకటికి రెండు స్కూళ్ళు తిరిగాను. వాళ్ళూ ఏదో చెప్పుకుంటూ వచ్చారు. నా గుమస్తా జీతానికి అప్పో, సొప్పో చేసి సీటు సంపాదించడం పెద్ద కష్టం కాదు. కానీ, ఎందుకో ఆ వాతావరణమే నాకు నచ్చ లేదు. నెలకి 50కి తగ్గని ఫీజులు. బిజినెస్ వాతావరణం. ఆ కాన్వెంటు ప్రాంగణాలే నా మనస్సును ఎక్కడో సుతిమెత్తగా దెబ్బకొడుతున్నాయి.

నా కాళ్ళు నాకు తెలీకుండానే గవర్నమెంటు స్కూలు వైపు నడిచాయి. అక్కడ నాలుగైదు పాకలు, వాటి మధ్య ఒక చెట్టు ఆ చెట్టుకి గంట, ఆ గంట మ్రోగుతూ వుంది. నాకూ దానికీ ఏదో పూర్వ సంబంధం వున్నట్టు తోచింది. అక్కడ రద్దీ లేదు, ఒక్కో క్లాసులో సట్టుమని పది మంది పిల్లల్లేరు. నేనింకేమీ ఆలోచించలేదు. హెడ్మాస్టరు రూం వైపు నడిచాను అప్లికేషన్ ఫారం తీసుకోవడానికి!

—వైబోయిన సత్యనారాయణ

## సంస్కృతి



సూర్యుడికి జన్మనివ్వటానికి పూర్వాంబరం పురిటి నొప్పులతో బాధపడుతోంది.

141 అప్ కోరమేండల్ ఎక్స్‌ప్రెస్‌కి క్లియరెన్స్ ఇచ్చే హడావిడిలో తిరుగుతున్న స్టేషన్ మాస్టరు, ప్లాట్‌ఫాం స్తంభానికి జారబడి కూర్చున్న అప్పలకొండని చూసి ఆగిపోయాడు. అప్పలకొండ స్టేషన్ కళాసీ. చాలా దిగులుగా కనబడింది అతని మొహం. నిండు గర్భిణి అయిన అతని భార్య దగ్గరలోనే ప్లాటుఫాం మీద పడుకుని వుంది.

"కొంప మునిగి పోయిందండీ బాబుగారు." స్టేషన్ మాస్టర్ని చూసి భోరుమని ఏడ్చాడు అప్పలకొండ. "దీని కడుపులోని బిడ్డ అడ్డం తిరిగిందట. కడుపు కొయ్యాలట."

"మరి యిక్కడ వుండిపోయావేంటి?"

"పాసింజరు బండి గురించండీ. కార్లో తీసికెళ్ళకూడదట."

మరో మూడు గంటలకి గాని పాసింజరు రాదు. వచ్చినా ఆ బండి బెజవాడ చేరుకొనేదెప్పుడో...

మెడలోని ఏసుక్రీస్తు శిలువని కళ్ళకద్దుకొని

## యువతరం

విద్యార్థులే సెలవులు సెల్ఫ్ డిక్లేర్ చేసుకోవడం వలన నేను ఇంటికి వెళ్ళాల్సి వచ్చింది. ఇది మా యూనివర్సిటీలో మామూలైన విషయం. బ్యాగ్ సర్దుకుని బస్టాండు కెళ్ళాను. పది నిమిషాల్లో వస్తుందని కంట్రోలర్ చెప్పిన ఆ బస్సు పగలు దాటినా పత్తా లేదు.

అయిదు గంటలకు వచ్చిన ఆ బస్సు ఎక్కడంలో అయిదు సెకన్లు ఆలస్యం చేయడంతో, ఒళ్ళంతా అమృతాంజనం రుద్దుకోవాల్సి రావడం ఖాయం అనుకున్నాను.

డ్రైవర్ గారి దకూతనం (లగేజి తెచ్చుకున్న ప్రయాణీకుల విషయంలో), కండక్టర్ గారి కరుకుతనం (టికెట్స్... టికెట్స్... అని కర్ణపుటాలు అదిరేట్టు అరవడంలో), ఫిమేల్ పాసెంజర్ల సైటింగులు, ఇత్యాది సీన్ల అనంతరం బస్సు ఊరిని చేరింది.

అంగుళం మందంతో చేరిన దుమ్మును అరగదీసే ప్రయత్నాన్ని ఆపుకొని ఇంటివైపు దారితీశాను. ఫర్లాంగు దూరం నడిచేసరికి పాటలు, నినాదాలు వినబడసాగాయి. నడక వేగాన్ని, కర్ణ గ్రహణ సామర్ధ్యాన్ని పెంచడం వలన అది వీరమల్లు విజయ ప్రదర్శన అని తేలింది.

ట్రాక్టర్ ట్రాలీలో కిక్కిరిసిన కుర్రాళ్ళు తమకంతో నినాదాలు చేస్తున్నారు. వారంతా గొంతు వరకు తాగున్నారన్న సంగతిని వారి చేష్టలు చూసి చెప్పవచ్చు. వీరమల్లు ట్రాలీ ముందు భాగంలో నిల్చుని ఏదో మాట్లాడుతున్నాడు. చుట్టూ జనం జోరీగల్లా మూగి వున్నారు. ట్రాక్టర్ ముందు కొందరు తెలుగు సినీ హీరోల్ని యాక్షన్లను (తెలుగు) అనుకరిస్తూ గంతులేస్తున్నారు. కొందరు తప్పట్లు కొడుతున్నారు.

డ్రైవర్ ఒళ్ళు గాల్లో తేలి ముందున్న గాడీని గమనించలేదు. గాడీకి కోపమొచ్చి ఓ కుర్రాడి బాడీని కోరింది. వాడు ఇంజన్, ట్రాలీల మధ్య లింక్‌పై నుంచి ఎగిరి కింద పడ్డాడు. వాడి దేహంపై నుంచి ట్రాలీ యొక్క వీల్సు విజయ విహారం చేశాయి. వీరమల్లుకు మల్లే...

కుర్రాడే ట్రాక్టర్‌కు ఎదురొచ్చాడని, వారి తప్పేమీ లేదని వీరమల్లు మనుషులు వాదించారు. సానుభూతిని వర్షించారు. డబ్బులు కురిపించారు. ఆ కుర్రాడి విధవ తల్లి నోరు మూయించారు.


ఆవేశపడ్డ నన్ను అణచడానికి వీరమల్లుకు అయిదుగురు మనుషులు కావల్సి వచ్చింది. మా నాన్నకు గాభరా హెచ్చింది. ఫలితంగా నేను తిరిగి హాస్టలుకు రావల్సి వచ్చింది.

విషయాన్ని విన్న నా మిత్రులు నాపై మిక్కిలి కోపగించారు. చిరక బాదకుండా వదలినందుకు వీరమల్లును పొగుడుతూ చిన్న సైజు లెక్చరిచ్చారు.

వారం రోజుల తరువాత..., వీరమల్లుకు మంత్రి పదవిచ్చారన్న పేపర్ న్యూస్ కంటే, సెమినార్‌లో యువతరం బాధ్యతల మీద నా మిత్రులు తెగవాగడం నాకు భలే ఆశ్చర్యాన్ని కల్గించింది.

-ఎడమ శ్రీనివాసరెడ్డి






రూమ్‌లోకి వడిచాడు స్టేషన్ మాస్టరు. ఆ రెండు ప్రాణాలని ఆ ప్రభువే కాపాడాలి అని అనుకున్నాడు.

సీటులో కూర్చున్నా కూర్చో బుద్ధి పుట్టలేదు అతనికి. అప్పలకొండ బెజవాడ చేరటం ఆలశ్యమైతే.

అప్పలకొండ చాలా మంచివాడు, స్నేహశీలి. అడగకుండానే ఎవరికైనా సహాయం చేస్తాడు. మరి అతనికి ఈ బాధేమిటి.

అతని మనసులోని ఆలోచనలలో చీకటికి పొరలు మెల మెల్లిగా తొలగిపోయాయి.

"రెడ్ సిగ్నల్ చూసిన 141 అప్ సడనగా స్టేషన్‌లో ఆగింది. అప్పలకొండని, అతని భార్యని 141 అప్‌గార్డుకి అప్పచెప్పి పచ్చ జెండా ఊపాడు స్టేషన్ మాస్టర్.

రెండు నిండు ప్రాణాలని కాపాడాననే సంతృప్తి ముందు 141 అప్ షెడ్యూల్డుగా ఆపినందుకు రాబోయే ఛార్జి షీటుగాని, మరో మారుమూల గ్రామానికి రాబోయే ట్రాన్స్‌ఫర్‌గాని చాలా తేలికగా తోచింది అతనికి.

– ఎల్.ఆర్. స్వామి

# తేడా

సిటీబస్ కోసం గంట క్రితం నుంచి ఎదురు చూస్తున్నాడు పరంధామయ్య. నిలబడి నిలబడి కాళ్లు పీక్కుపోతున్నాయి. దాహంతో నాలుక పిడచకట్టుకుపోతోంది. మంచినీళ్లెక్కడన్నా దొరుకుతాయేమోనని చుట్టూ పరికించాడు. అలాంటి సూచన లేవీ కనిపించకపోవడంతో సోడా తాగుదామనిపించింది. కానీ మళ్లీ అంతలోనే ఇంకొద్ది సేపు నిలబడితే బస్సు రానే వస్తుంది కదా! అయిదు నిమిషాలలో ఇంటికి చేరుకుంటాడు. మళ్లీ పావలా దీనికోసం వృథా చేయడం ఎందుకనిపించి మిన్నకుండిపోయాడు.

బాబూ ధర్మం..... ఓ పావలా ధర్మం చేయండి మీ పాపాలను మీ మంచి దూరం చేసుకోండి. గట్టిగా అరుస్తున్నాడు బస్ స్టాప్ పక్కన కూర్చున్న బిచ్చగాడొకడు. కాషాయ వస్త్రాలు, నుదుట విభూతితో ప్రత్యేకంగా కనిపిస్తున్నాడు వాడు. వాడి పక్కనే ఒక త్రిశూలం గుచ్చి వుంది. దానికి మూడు నిమ్మకాయలు అతికించి వున్నాయి. వాడి మాటలు వినగానే నాగస్వరం విన్న నాగుబాముల్లా నిలబడిపోయి చిల్లర లేకపోతే మార్చి మరీ వాడి బొచ్చెలోకి భక్తిగా వేస్తున్నారు జనం.

మరో అరగంట గడిచిపోయింది. అయినా బస్సు మాత్రం కనిపించలేదు. ఇక నిలబడే సహనం నశించింది పరంధామయ్యకి. సోడా తాగకపోతే శోష వచ్చి పడిపోతానేమోనని అనిపించింది. తాగుదామా? వద్దా? అని ఒక్క నిమిషం తర్జన భర్జన పడి చివరకు మెల్లగా కూల్ డ్రింక్ షాప్ వైపు నడిచాడు.

సోడా తాగుతుండగా పరంధామయ్యకు అనిపించింది- పాపం ఆ బిచ్చగాడు ఇందాక ఎప్పటి నుంచో, తనకన్నా ముందు నుంచి ఎండలో అలా అరుస్తున్నాడు. పావలానె కదా ఓ సోడా ఇప్పిస్తే మనస్సులోనే అనుకుని వాడిని పిలుద్దామని అటువైపు తిరిగాడు.

అప్పటికే బిచ్చగాడు షాపువైపు వస్తూ కనిపించాడు. వాడు దగ్గరకు రాగానే ఇంకో సోడా ఇవ్వు బాబూ అని షాపువాడితో అనబోయాను.

ఇంతలో "ఓ స్ప్రైంట్ కొట్టు" పిడుగులా అన్నాడు బిచ్చగాడు. పరంధామయ్య ముందే డ్రింక్ తాగి సీసా తిరిగిచ్చి డబ్బులు చెల్లించేశాడు.

ఆశ్చర్యంతో చూస్తుండిపోయాడు పరంధామయ్య. తెగించలేని మధ్యతరగతివాడికి సోడాలే గతి అని మనస్సులోనే అనుకుని బస్ స్టాప్ వైపు కదిలాడు.

—జి.సుధాకర్

# అదో రకం

సహజంగా నాది మౌనంగా వుండే స్వభావం. అతనిదీ అంతే! ఎంతో అవసరమయితేనే గాని, నోరు విప్పి మాట్లాడే స్వభావం కాదు ఇద్దరిదీ!

ఇద్దరమూ ఫిజిక్స్ విద్యార్థులంకనుక సబ్జెక్టు వివరాలు, రికార్డు వర్కు, ఎనాలిసిస్ అడపా దడపా చర్చించుకునే వాళ్ళం. క్రమంగా మా మైత్రి కొంచెం గాఢమైంది.

హాస్టలు బిల్లు, ఇతర ఖర్చులు కలిపి మాకు నెలసరి నాలుగు వందలు అవుతుంది. ఇంటి నుండి నాకు ప్రతి నెల డ్రాఫ్ట్ వస్తుంది. అయితే శేషుకు మాత్రం అడపా దడపా మనియార్డర్లు కూడా వస్తుంటాయి. బహుశా బంధువులెవరయినా సర్దుబాటుకోసం కొంత డబ్బు పంపుతున్నారేమో అనుకున్నాను.

ఒక రోజు హాస్టలు బిల్లు కట్టి వస్తూ "నీకు చాల మంచి బంధువులున్నారు కదూ!" అన్నాను శేషుతో.

"అంటే!" అన్నాడతను సాలోచనగా.

"అప్పుడప్పుడు నీకు మనియార్డర్లు పంపిస్తుంటారుగా!" అన్నాను.

శేషు నావైపు చూసి మందహాసం చేశాడు. కాని ఏమీ చెప్పలేదు. నేను కూడా రెట్టించి అడగలేదు.

గదికి చేరాక మని ఆర్డరు కూపన్లు కొన్ని నా ముందు పడేసాడు శేషు.

"ఏమిటిది?" అన్నాను.

"ఎంత ఎం.ఒ. చేశారో చూడు!" అన్నాడు.

"అర్థ రూపాయి మాత్రమే!" అన్నాను ఆశ్చర్యంగా.

అన్నీ అర్థ రూపాయి కూపనులే! మరీ ఆశ్చర్యమేమంటే, అవన్నీ కూడా శేషు నాన్న పంపినవే!

"ఏమిటిదంతా! నా కర్థం కావడం లేదు" అన్నాను అయోమయంగా.

"మా నాన్నది అదొకరకమయిన మనస్తత్వం. కాని ఎవ్వరికీ హాని కలిగించేది కాదు. ఎప్పుడో ఇరవయి సంవత్సరాలనాడు ఆయన రాసిన ఉత్తరమొకటి అవతల వారికి చేరలేదట! పోస్టులో పోయి వుంటుందని ఆయన నమ్మకం. అప్పటి నుండి ఆయన ఉత్తరాలు రాయడం మానివేశారు!" అన్నాడు శేషు.

"మరి!" అన్నాను సరిగా అర్థం కాక.

"మరేం లేదు. ఎవరికి ఉత్తరం రాయాల్సివచ్చినా అర్థ రూపాయి మనియార్డరు చేస్తారు. ముప్పయి పైసలు ఎం.ఒ. కమిషన్ ఖర్చు అవుతుంది. కూపన్‌లో చిన్న చిన్న అక్షరాలలో కుదించి ఉత్తరం రాస్తారు. మొత్తం మీద ఎనభయి పైసల ఖర్చుతో అవతలవారికి ఎంతటి ముఖ్యమయిన సమాచారమయినా అవలీలగా చేరుతుంది. ఇది ఆయన సిద్ధాంతం. నాకు ప్రతి నెల నాలుగు వందలు డిమాండు డ్రాఫ్ట్ పంపుతారు. మధ్యలో ఏదయినా సమాచారం తెలియపరచవలసి వస్తే అర్థ రూపాయి మనియార్డరు చేస్తారు. ఇది ఇతరులకు విడ్డూరంగా వుండవచ్చు! కాని మేమంతా ఆయన మనస్తత్వానికి అలవాటు పడిపోయాం!" అన్నాడు శేషు.

ఏం మాట్లాడాలో అర్థం కాక మౌనంగా వుండిపోయాను.

—కెప్టెన్ షేక్ మౌలాలి

